నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023

HYDERABAD

పేజీలు : 16
PAGES



అడ్డగుట్ట రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

హ్యాట్రిక్ సర్కార్
హ్యాట్రిక్ సీఎం

# హమారా షహర్ హమారా కేసీఆర్

## కులం కొట్లాట లేదు.. మతం పంచాయితీ లేదు

మతసామరస్యంతో ప్రశాంతంగా మహానగరం

- కోహ్లీ సెంచరీలా బీఆర్ఎస్ సెంచరీ పక్కా
- పాతబస్తీ, ఎయిర్‌పోర్టులకు మెట్రో విస్తరణ
- గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన
- గచ్చిబౌలి తరహాలో గోషామహల్ అభివృద్ధి
- పజ్జన్న గెలుపుతో సికింద్రాబాద్‌కు మహర్దశ
- రోడ్ షోలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

సెంటర్ స్ప్రెడ్‌లో.. 7

*"తొమ్మిదన్నరేండ్లలో కులం కొట్లాట లేదు.. మతం పంచాయితీ లేదు.. ఒక్క రోజూ కర్ఫ్యూ లేదు.. మతసామరస్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహానగరం ప్రశాంతంగా ఉంది. మన నగరాన్ని.. మన నాయకుడిని కాపాడుకుందాం.."* అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం నగరంలోని నాంపల్లి, గోషామహల్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో ఆయన రోడ్ షోలలో పాల్గొని ప్రసంగించారు. పాతబస్తీ, ఎయిర్‌పోర్టులకు మెట్రో విస్తరిస్తున్నామన్నారు. కరెంట్, తాగునీటికి ఢోకా లేదని, గచ్చిబౌలి తరహాలో గోషామహల్‌నూ అభివృద్ధి చేస్తామన్నారు. కోహ్లీ సెంచరీలాగా బీఆర్ఎస్ పార్టీ సెంచరీ సాధించాలన్నారు. నాంపల్లి, గోషామహల్‌లో గులాబీ జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. పజ్జన్న గెలుపుతో సికింద్రాబాద్ దశ మారిందని.. పద్మారావు లాంటి నాయకుడు ఉండటం ప్రజల అదృష్టమన్నారు. ప్రజల్లో ఉండే నాయకుడిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

**- సిటీబ్యూరో, నవంబరు 18 (నమస్తే తెలంగాణ)**



మల్లేపల్లి చౌరస్తాలో జరిగిన రోడ్ షోలో నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ కుమార్ గౌడ్‌తో..



గోషామహల్‌లో జరిగిన రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌తో..



కారుదే సర్కారు..

సీతాఫల్‌మండిలో జరిగిన రోడ్ షోలో కారు గుర్తుకు ఓటేయాలని చెబుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్